# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 10 జనవరి 2025

Digital Edition


## పెట్టుబడులు ఆకర్షించేలా వరంగల్ విమానాశ్రయం



ప్రజా గొంతుక డెస్క్ వరంగల్ మహానగరంగా ఎదగడానికి వీలుగా విమానాశ్రయానికి రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ (మామునూరు) విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష నిర్వహించారుఆయా దేశాల పెట్టుబడులు ఆకర్షించేలా వరంగల్ విమానాశ్రయం ఉండాలని, దక్షిణ కొరియాతో పాటు పలు దేశాలు తమ పెట్టుబడులకు విమానాశ్రయాలను ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ వివరించారు. కొచ్చి విమానాశ్రయం అన్ని వసతులతో ఉంటుందని, దానిని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.వరంగల్ ఔటర్ రింగు రోడ్డు, రేడియల్ రోడ్లు విమానాశ్రయానికి అనుసంధానంగా ఉండాలని సీఎ రేవంత్ చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాల ప్రజలు భవిష్యత్‌లో వరంగల్ విమానాశ్రయం నుంచే రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.




## నెల పాటు ర్యాపిడో సేవలు బంద్

ప్రజా గొంతుక డెస్క్ ఆహ్మదాబాద్ ప్రాంతీయ రవాణా కార్యాలయం ర్యాపిడో సేవలను 30 రోజుల పాటు నిలిపివేసింది. రిక్షా అసోసియేషన్ల నుంచి వచ్చిన అనేక ఫిర్యాదులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ర్యాపిడో కంపెనీకి ఆర్టీవోపలుసార్లు నోటీసులు జారీ చేస్తూ.. వస్తున్న ఫిర్యాదులకు వివరణ ఇవ్వాలని కోరింది. కానీ సంస్థ దీనికి సమాధానం ఇవ్వడంలో విఫలమైంది. అగ్రిగేటర్ రూల్స్ 2020 ప్రకారం.. వాణిజ్య అవసరాల కోసం ప్రయాణీకులను తీసుకెళ్లే ద్విచక్ర వాహనాలు పసుపు రంగు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలి. దాని కార్యకలాపాలలో ఉపయోగించే వాహనాలకు తప్పనిసరి బీమా కూడా అవసరం. ఈ రెండు నియమాలను ర్యాపిడో ఉల్లంఘించినట్లు కనుగొనబడింది.ర్యాపిడో బైక్ సర్వీస్‌కు ప్రజల్లో విపరీతమైన ఆదరణ పెరగడంతో నిబంధనల ఉల్లంఘించినట్లు ఆటో యూనియన్లు ఆర్‌టీఓకు ఫిర్యాదు చేశాయి. దీంతో సంస్థ సేవలను 30 రోజుల పాటు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## కేటీఆర్ విచారణ పూర్తి



ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.. మాజీ మంత్రి కేటీఆర్ ను ఏసీబీ సుదీర్ఘంగా విచారించింది. ఏసీబీ అధికారులు ఈ రోజు ఉదయం నుంచి దాదాపు ఏడు గంటల పాటు విచారణ చేసారు.కేటీఆర్ బయటకు వస్తారా..అరెస్ట్ చేస్తారా అనే సస్పెన్స్ కు తెర దించుతూ విచారణ పూర్తయిన తరువాత కేటీఆర్ బయటకు వచ్చారు. ఏసీబీ అడిగిన సమాచారం ఇచ్చానని.. ఎప్పుడు పిలిచినా విచారణ కు వస్తానని కేటీఆర్ చెప్పారు. అర్థం లేని ప్రశ్నలతో ఏసీబీ విచారణ సాగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఫార్ములా ఈ రేసు కేసు లో ఏసీబీ కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించింది. ఈ ఉదయం నుంచి ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారణ చేసిన ఏసీబీ అధికారులు కేటీఆర్ మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పినట్లు సమాచారం. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అవినీతి చేసినట్లు ఆధారాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే అధికారులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు కేటీఆర్ ను విచారణ చేసినట్లు తెలుస్తోంది. కాగా, రేవంత్ రాసిన ప్రశ్నలనే ఏసీబీ అధికారులు నలబై రకాలుగా అడిగారని.. ఒక్కటి కూడా కొత్త ప్రశ్న లేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. పైసలు ఇక్కడి నుంచి పంపామని... అక్కడ వచ్చాయని వారు చెబుతున్నప్పుడు ఇక అవినీతి ఎక్కడని తాను ప్రశ్నించినట్లు కేటీఆర్ వెల్లడించారు.ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ ప్రమేయం పై కొంత కాలంగా చర్చ సాగుతోంది. ఈ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి వచ్చిన సమయం నుంచి ఏసీబీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేసారు. న్యాయస్థానం అరెస్ట్ చేయవద్దంటూ మధ్యం తర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా క్వాష్ పిటీషన్ ను కొట్టివేసింది. దీంతో, కేటీఆర్ సుప్రీం కోర్టుకు వెళ్లారు. అక్కడ ఇంకా కేసు విచారణకు రాలేదు. ఈ సమయంలోనే ఏసీబీ నోటీసుల మేరకు కేటీఆర్ ఈ రోజు విచారణకు హాజరయ్యారు.



## మృతులకుటుంబంలో ఒకరికి ఉద్యోగం


ప్రజా గొంతుక డెస్క్ తిరుపతి వైకుంఠ ద్వార దర్శనాల కోసం టికెట్ల జారీ చేసే సమయంలో తొక్కిసలాట కారణంగా మృతి చెందిన కుటుంబాలకు సీఎం చంద్రబాబు కీలక హామీ ఇచ్చారు.మృతుల కుటుంబాల్లో ఒకరికి టీటీడీలో కాంట్రాక్ట్ ఉద్యోగం కల్పిస్తామని భరోసానిచ్చారు. దీంతో పాటుగా బాధితులకు పరిహారం కూడా అందిస్తున్నట్లు ప్రకటించారు.

తొక్కిసలాట కారణంగా గాయపడి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సీఎం చంద్రబాబు పరామర్శించి వారి కుటుంబాలను ఆదుకుంటామని మాటిచ్చారు. టీటీడీ ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. తొక్కిసలాట కారణంగా తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయని.. వారికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామన్నారు సీఎం చంద్రబాబు. వీరితో పాటుగా తొక్కిసలాటలో గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు టీటీడీ ఉన్నతాధికారులతో అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఎంతో దూరం నుంచి శ్రీనివాసుని దర్శనం కోసం వచ్చి గాయపడిన 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని మాటిచ్చారు.క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టికెట్ల జారీ సమయంలో భక్తులను కంట్రోల్ చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, తొక్కిసలాట జరిగినప్పుడు జనాలను సమర్థంగా నిర్వహించలేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తుందని పవన్ తెలిపారు. "తప్పు జరిగింది, అందుకు క్షమించండి. అయితే ఇంతమంది అధికారులు ఉన్నా ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం తగు విషయం కాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు

## వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన స్థలాన్ని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పరిశీలించారు. అనంతరం స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఆసుపత్రి ఎదుట మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అని జగన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు."గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు" అని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, టీటీడీ అధికారులు, పోలీసులు ఎవరూ సమర్థంగా భద్రతా ఏర్పాట్లు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఒక చోట మాత్రమే తొక్కిసలాట జరిగినట్లు చూపించి చంద్రబాబు అబద్ధాలు ఆడుతున్నారు" అని ఆరోపించారు.





# శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితి డాక్టర్స్ ను అడిగి తెలుసుకున్న అల్లు అర్జున్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సంధ్య థియేటర తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీ తేజ్ క్రమంగా కోలుకుంటున్నాడు.అల్లు అర్జున్ స్వయంగా కిమ్స్ ఆస్పత్రికి వచ్చి బాలుడిని పరామర్శించారు. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు.అలాగే పిల్లాడి తండ్రికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. బన్నీ వచ్చి వెళ్లిపోయిన తర్వాత మరోసారి శ్రీ తేజ్ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు కిమ్స్ డాక్టర్లు.పిల్లాడికి అందుతున్న చికిత్స గురించి మరిన్ని అప్డేట్స్ అందించారు.'శ్రీ తేజ్ ఆరోగ్యం కుదుట పడుతోంది.అతను క్రమంగా కోలుకుంటున్నాడు.యాంటి బయోటిక్స్ కూడా ఆపేశాం.కానీ ఇంకా వెంటిలేటర్‌పైనే శ్రీ తేజ్ చికిత్స కొనసాగుతుంది'అని వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి హెల్త్ బులెటిన్ లో ఇవి మాత్రమే చెప్పుకొచ్చారు వైద్యులు. మరోవైపు శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని అందరూ ప్రార్థిస్తున్నారు.కాగా మంగళవారం అల్లు అర్జున్?తోపాటు తెలంగాణ ఎఫ్?డీసీ ఛైర్మన్,నిర్మాత దిల్ రాజు శ్రీ తేజ్ ను పరామర్శించారు. పిల్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి కిమ్స్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు అల్లు అర్జున్.అనంతరం శ్రీతేజ్ కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# భద్రాద్రిలో''ప్లాస్టిక్ ఫ్రీ ఛాలెంజ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జే.డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ ఛాలెంజ్ సెల్ఫీ స్టాండ్ ని ప్రారంభించిన ఈవో రమాదేవి 2018 నుంచి భద్రాచలం పట్టణంలో మరియు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న జే.డీ ఫౌండేషన్ ని అభినందించారు,భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి.ఈ మేరకు ముక్కోటి సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిషేధం చాలెంజ్ అనే సెల్ఫీ పాయింట్ ని దేవస్థానం ప్రాంగణంలో ఈ.వో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి దేవస్థానం కూడా సహకరిస్తుందని ఇప్పుడున్న కాలానికి అనుగుణంగా విన్నూత్న పద్ధతిలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ఆకట్టుకుందని తెలిపారు.దేవస్థానం గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీస్టాండ్ ని పలువురు భక్తులు, ప్రజలు అధికారులు సెల్ఫీలు తీసుకుని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా జెడి ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ ఈవో,అధికారులకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ హన్సి,కడాలి నాగరాజు,యూసఫ్ మియా,అంబికా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలుఅప్రమత్తంగా ఉండండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :- బాలికలో అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వేధించిన అసభ్యంగా మాట్లాడిన వెంటనే సి టీంకు ఫిర్యాదు చేయాలని అట్టి వారిపై తగు చర్యలు తీసుకుంటామని సీ టీం హెడ్ కానిస్టేబుల్ పద్మ తెలిపారు. గురువారం అచ్చంపేట మండలంలోని ఐనోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఎవరు ఎలాంటి వికృత చర్యలకు పాల్పడిన హింసించిన అనవసరంగా స్పర్శించిన వారిపై నేరుగా గాని ఫోన్ ద్వారా గాని మాకు సమాచారం తెలియజేసినట్లయితే వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని దీనికి ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మీ పేరు కూడా రహస్యంగా ఉంచబడుతుందని తెలియజేశారు. ఒక చిన్న పిర్యాదు ద్వారా మీరు మిమ్మల్ని రక్షించుకున్న వారు అవుతారని మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి టీం కానిస్టేబుల్ వెంకటేష్ రాథోడ్, ఉపాధ్యాయులు తుకారాం నాయక్, రాములు,బలరాం, సూర్యనారాయణ, శంకరయ్య,రవి,తదితరులు పాల్గొన్నారు.




# గౌరవ ఎమ్మెల్యే మేఘ రెడ్డి గారిచే ఆవిష్కరించిన పెబ్బేరు రెడ్డి సేవ సమితి క్యాలెండర్



ప్రజా గొంతుక : పెబ్బేరు మండల రెడ్డిసేవా సమితి వారి నూతన సంవత్సరం 2005 క్యాలెండర్ ను స్థానిక శ్రీ వల్లపు రెడ్డి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు రెడ్డి సేవా సమితి అధ్యక్షులు శ్రీ గౌని వేమారెడ్డి గారి ఆధ్వర్యంలో వనపర్తి గౌరవ ఎమ్మెల్యే శ్రీతూడీ మేఘ రెడ్డిగారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెబ్బేరు మండలం రెడ్డి సేవా సమితి శాఖ అనాగారి న రెడ్డి వర్గాల వారిని ఆదరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూర్చే పథకాలు ఉంటే అవి అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెబ్బేరు రెడ్డి సేవ సమితి తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

వలిగొండ జనవరి 9 ప్రజా గొంతుక ప్రతినిధి.



న్యూస్ 24 తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య చేతుల మీదుగా గురువారం రోజున ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నది న్యూస్ 24 తెలుగు దినపత్రిక అని అన్నారు ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో న్యూస్ 24 తెలుగు దినపత్రిక ముందుందన్నారు ఈకార్యక్రమంలో న్యూస్ 24 తెలుగు రిపోర్టర్ పోలేపాక బిక్షపతి,ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనె మూతల విమల వెంకటేష్, పిఎ బలరాం,మాజీ మార్కెట్ డైరెక్టర్ మునుకుంట్ల అశోక్ గౌడ్, మురళి ముదిరాజ్,యాది మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు

# బ్యాటరీ వాహనాలను నూతన టీ స్టాల్ ప్రారంభించిన.తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ టూరిజం-భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారాములవారి ఆలయ సన్నిధి సమీపంలోని ప్రముఖ తెలంగాణ టూరిజం,హరితా హోటల్ నందు అతిధుల సౌకర్యార్థం నిమిత్తం బ్యాటరీ వాహనాలను నూతన టీ స్టాల్ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు గౌతెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, టూరిజం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు నియామకం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



.సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు నియమితులైనారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా నా నియామకానికి ఆశీర్వదించి, అవకాశం ఇచ్చి, ప్రోత్సహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ కు హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . నా నియమకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు , జిల్లా సభ్యత్వ ప్రభారి అర్మల్ల పోశం,అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పాల్సాని సంపత్ రావు , టౌన్ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులకు, సుల్తానాబాద్ బిజెపి పట్టణ బూత్ అధ్యక్షులకు, పట్టణ బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భముగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ, నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ,బిజెపి పార్టీ బలోపేతానికి ,వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక సంఖ్యలో గెలువడానికి కృషిచేస్తానని తెలిపారు. అన్ని రకాలుగా ప్రోత్సహించిన పాత్రికేయ ప్రింట్ అండ్ మీడియాకు పెద్దలకు, హిందూ బంధువులకు అభిమానులకు కృతజ్ఞతలు బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు తెలియజేశారు.



# గొర్రెకుంట లో రోడ్డు వెడల్పులో ఇండ్లు మరియు స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో మెయిన్ రోడ్డు 60 ఫీట్లు రోడ్డు వెడల్పు చేయటం వలన ఇరువైపులా ఇండ్లు మరియు స్థలాలు కోల్పోయిన ఎస్సీ మాదిగ కులానికి చెందిన మొత్తం బాధితులు ఉన్నారు వీరికి ఇండ్లు కోల్పోయి స్థలాలు లేక బయట అద్దె కట్టి ఉండేటువంటి ఆర్థిక స్తోమత లేదు వీరు రోజువారి కూలీలు వీరికి ప్రభుత్వ భూమిలో 120 గజాల స్థలము మరియు ఇల్లు సాంక్షన్ చేయవలసిందిగా కోరుకుంటున్నారు ప్రభుత్వ భూమైనటువంటి సర్వే నెంబర్లు స్థలాలు మరియు ఇల్లు సహాయం ప్రకాష్ రెడ్డి ని కలసి బాధితులు తమ గోడును విన్నవించుకున్న బాధిత కుటుంబాలు వారికి చేయవలసిందిగా కోరుచున్నారు.గత ప్రభుత్వంలో కూడా హామీలు ఇచ్చిన అమలు కాలేదు. తగినటువంటి న్యాయం చేయాలని ఎమ్మెల్యే అలాగే వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు గీసుకొండ ఎమ్మార్వోకి కూడా రోడ్డు వెడల్పు చేయటం వలన ఇండ్లు మరియు స్థలాలు కోల్పోయిన బాధితులు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు ల్యాదల్ల ఆనందం( చిన్న)కాంటెస్టెంట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కట్కూరి రవి జల్ల రాజ్ కుమార్ మరియు మాజీ వార్డు సభ్యులు ల్యాదల్ల నవీన్,గాజు శ్రీనివాస్ బైరపాక ప్రేమ్ సాగర్ ఇంద మనోజ్ పోలెపాక అభిలాష్,కేదాసీ జైబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుల నిర్ణయాలలో కక్షసాధింపు తగదు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



భారతీయ జనతా పార్టీ దోమ మండల బూత్ అధ్యక్షులకు మరియు క్రియాశీల సభ్యులకు, మండల ముఖ్య నాయకులకు నా యొక్క నమస్కారములు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈనెల 4-1 -2025 శనివారం నాడు జరిగిన దోమ మండల అధ్యక్ష ఎన్నికల అభిప్రాయా సేకరణలో మెజార్టీ సభ్యులు నా యొక్క పేరు ప్రపోజల్ చేసి నందుకు మీకు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయుచున్నాను, మీరందరూ నాపై ఉంచిన నమ్మకానికి నేను ఎంతో గర్విస్తున్నాను .కానీ జిల్లా పార్టీ నాయకులు మరియు రాష్ట్ర పార్టీ నాయకులు మెజార్టీ వచ్చినప్పటికీ నా యొక్క పేరు పక్కకు తొలగించి , మెజార్టీ అభిప్రాయం లేని వ్యక్తిని మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీకి ఇది శోభించదు, భారతీయ జనతా పార్టీ ధర్మంపై నడిచే పార్టీ , గ్రామస్థాయి కార్యకర్తలు మరియు క్రియాశీల సభ్యులు అభిప్రాయమే మొదటి ప్రాధాన్యత ఉండాలి. లీడర్ల అభిప్రాయం తర్వాత. ఈ విధంగా చేసేవారి ఇలాంటి అభిప్రాయ సేకరణ కార్యక్రమాలు ఎందుకు చేపట్టాలి మరియు కార్యకర్తలను ఎందుకు అవమాన పరుస్తారు శేరి రాంరెడ్డి



# దోమ అగ్రోస్ సెంటర్ ని తనిఖీ చేసిన ఏవో ప్రభాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ సెంటర్ ని గురువారం అగ్రికల్చర్ మండల అధికారి ఏవో ప్రభాకర్ రావు తనిఖీ చేయడం జరిగింది. ఆగ్రోస్ సెంటర్లో రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు. పురుగు మందులు. ఫర్టిలైజర్ అందుబాటులో ఉంటాయి ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని వాతావరణానికి అనుగుణంగా కావలసిన పిచికారి మందులు కావలసిన వేళల్లో పిచికారి చేసి నాణ్యమైన దిగుబడులను పొందే అవకాశం ఉంటుంది. సబ్సిడీ పరంగా అన్ని విధాలుగా బయట ప్రైవేటు మార్కెట్లో దొరికేకన్న. అగ్రోస్ సెంటర్లో నాణ్యమైన విత్తనాలు మందులు దొరుకుతాయని రైతులకు తెలియజేశారు....

# పేదింటి ఆడబిడ్డలకూ పెళ్లి కనుక సంతోషాన్ని అందిస్తోంది: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లేడు చౌదరిగూడె మండలంలో 63 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



జిల్లేడు చౌదరిగూడెం:పేదింటి ఆడబిడ్డల పెళ్లి చేసుకోవడానికి ప్రభుత్వం అందించే సహాయం ఎంతో విలువైనదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. గురువారం జిల్లేడు చౌదరిగూడె మండలంలోని 63 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా గొప్ప ఉపశమనం లభిస్తుందని చెప్పారు. వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చిన వారికి ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింతగా కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఆడపిల్లల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:తహసిల్దార్ జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఎజాస్ అలీ, సలీం, బాలరాజ్, గోపాల్, శివమౌళి, పాలమూరు యాదయ్య, పిట్ట రజిత, యాదగిరి గౌడ్, లింగం గౌడ్, భాస్కర్, గోబ్రియానాయక్, బోయ రామచంద్రయ్య, జగన్మోహన్ రెడ్డి, జక్కని రవి, సురేందర్, వెంకట్ రాములు, అశోక్, లబ్ధిదారులు మరియు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సంక్షేమ పథకాలకు ప్రజలు మద్దతుఈ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలు ఆర్థికంగా బలపడటమే కాకుండా, తమ జీవితాలను సంతోషంగా ప్రారంభించగలుగుతున్నారని పాల్గొన్న వారు అభినందించారు.

# రాముడు దర్శన భాగ్యం సామాన్య ప్రజలకా లేక వీ.ఐ.వీ లక.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అడుగడుగునా భారీ కేడ్లు పెట్టి స్థానిక ప్రజలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం లో రాముడి భక్తులకు స్థానికంగా ఉండే భక్తుల కంటే వివిఐపి లకు వీఐపీలకే అధికార యంత్రాంగం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని. సామాన్య భక్తులకు. స్థానికంగా భద్రాచలంలో నివాసం ఉండే భక్తులకు శ్రీ రాముడి దర్శనం భాగ్యం కల్పించే పరిస్థితి కనపడటంలేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు. అనేక ఏళ్లుగా భద్రాచలంలో అనేక ఉత్సవాలు జరిగాయని ఎటువంటి ఉత్సవాల్లో లేని అతి ఉత్సాహం అధికార యంత్రాంగంలో కనబడుతుందని. భద్రాచలం పట్టణంలో స్థానికంగా నివాసం ఉండే ప్రజలను కూడా గుడి వైపు వెళ్లే విధంగా వీలు లేకుండా అడుగడుగున బారి గేట్లు పెట్టి నిర్బంధానికి గురి చేస్తున్నారని.. ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్స్ ఇచ్చి ప్రజా ప్రతినిధులు వచ్చిన రాకపోయినా వారి పేర్లమీద వారిపాసులు తీసుకుని సామాన్య భక్తుల కంటే ముందుగా వారి అనుచర యంత్రాంగం పాసులు ఉపయోగించుకుంటుందని విమర్శించారు.స్థానికంగా ఉన్న రెవెన్యూ యంత్రాంగం కూడా ప్రజా ప్రతినిధుల సిఫార్సు లెటర్లు తీసుకొని అట్టి ప్రజా ప్రతినిధులు వస్తున్నారా లేదా తెలుసుకొని పాసులు మంజూరు చేయాలని అన్నారు... వీఐపీలు వివిఐపీల వారికి అధికార యంత్రాంగ%శీ% ఇస్తున్న ఫోటో కాల్ వల్ల స్థానిక ప్రజలకు దర్శన భాగ్యం కలగటంలేదని దైవ దర్శనం ముందు అందరూ సమానమని సంకేతాన్ని అధికార యంత్రాంగం గుర్తించుకోవాలని అన్నారు.

# పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు వచ్చేంతవరకు భూ పోరాటాలు కొనసాగిస్తాం పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

సిపిఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఈరోజు ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354 355 లోగల ప్రభుత్వ భూమి పరిరక్షించాలని నాయబ్ తాహశీల్దార్ గద్దం రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని మరిచిన రాష్ట్ర ప్రభుత్వం నిల్వ నీడలేని పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టి ఇవ్వాలని ఖిలా వరంగల్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించి పేద ప్రజలకు పంచి పట్టాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆ భూములను పేద ప్రజలకు పంచుతుందని అన్నారు ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354 355 లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్కున్నా,వారిపైన చర్యలు తీసుకోని ప్రభుత్వ వేంటనే భూమిని పరిరక్షించాలని అన్నారు ఇట్టి భూములో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టివ్వాలని 60 గజాల నివాస స్థలం కోసం పోరాడుతున్న పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అన్నారు.పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చక పోవడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందునే పేదలు తమకు ఇండ్ల స్థలాల కోసం సిపిఐ ఆద్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాల పంపిణీ జరిగే వరకూ పేదలకు సిపిఐ అండగా వుంటుందని చెప్పారు.అలాగే సర్వే నంబర్ 357 పై విచారణ జరిపించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీ ఏలేందర్ మండల సహాయ కార్యదర్శి ఓర్సు రాజు జిల్లా సమితి సభ్యులు యండి అక్బర్ మరియు మంద నవీన్,పోలెపాక మల్లేష్,సునీత,నర్సింగ్,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9 చిక్కిరి శ్రీకాంత్




మహేశ్వరం మండలంలోని పడమటి తాండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మాజీ సర్పంచ్ సభావత్ అనితా రవి నాయక్,?లింగ్యా నాయక్ తో కలిసి ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- గతంలో కొన్ని సంవత్సరాలు గిరిజన సోదరులు తాండలను గ్రామ పంచాయతీలుగా చెయ్యలని చేసిన పోరాటాన్ని దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ రాగానే తాండలను గ్రామ పంచాయతీలుగా చేసి పాలన వారే నిర్వహించుకునేటట్లు చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని అందులో భాగంగానే నాగరం గ్రామ పంచాయతీలో ఉన్న పడమటి తాండను గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులతో తాండ రూపురేఖలు మారి పోయాయని,గత ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిచాయని.ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఏ ఒక్క గ్రామ పంచాయతీకి ఇవ్వలేకపోయిందని అన్నారు. తప్పనిసరి లోకల్ ఎలక్షన్స్ చెయ్యాల్సి వచ్చిన పరిస్తితి ఏర్పడిందని. కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం లేనందున ఓటర్లను ప్రసన్నం చేసుకునే ఉద్దేశంతో మళ్ళీ రైతుబందు (రైతుబరోసా) ఇస్తామని మాయమాటలు చెప్తున్నారు. ఒకవేళ ఇచ్చిన ఎలక్షన్ కోసం ఒక్కసారే ఇస్తారని అన్నారు. సంపూర్ణ రుణమాఫీ చెయ్యనేలేదు,రెండు సార్లు రైతుబందు ఎగ్గొట్టారు. 15 వేలు ఇస్తామన్న రైతుబరోసా 12 వేలకు కుదించారని అని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎం చేశారో చెప్పలేక ?చెప్పడానికి ఏమి చెయ్యలేదు? లోపాలను కప్పిపుచ్చుకునేందుకే గతప్రభుత్వం ఎం చేసిందని ఎదురు దాడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెప్తున్నారని. గతంలో మీ మాయమాటలని నమ్మిన ప్రజలు ఇప్పుడు నమ్మేపరిస్థితిలో లేరని మీకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారుకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామ ప్రజలు,ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకి ఉరికెళ్తున్నారా... జాగ్రత్త.పోలీస్ వారి సూచనలు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం




సంక్రాంతి పండుగకు వివిధ గ్రామాలకు వెళ్తున్న ప్రజలకు పోలీస్ శాఖ వారు పలు సూచనలు చేశారు.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది.ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి.రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక.సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మి గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు..

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ సైకిల్ యాత్ర.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ ప్రజా ప్రభుత్వం, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల అంశం చేర్చి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది అని టి యు ఎఫ్ నాయకులు అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వానికి శక్తిని అందించాలని టి యు ఎఫ్ ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ పటేల్ 41 రోజుల అయ్యప్ప దీక్షలో 41 దేవాలయాల దర్శనం సైకిల్ యాత్ర ద్వారా కార్యక్రమం చేపట్టారు.ఈ యాత్ర ఈ రోజు ఇల్లందకుంట మండలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి చేరుకుంది.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు పాల్గొని శ్రీనివాస్ కీ పూల దండలతో సత్కరించి శాలువాలతో సన్మానం చేశారు. ఈ యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఉద్యమకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చందుకు సానుకూలంగా ఉందని త్వరగా నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు, రాజీరు నాయకులు కారింగుల రాజేందర్, గైకోటి రాజు, కుమారస్వామి, బుడిగె శ్రీకాంత్, బిజిగిరి శ్రీకాంత్, అరుణ్ రెడ్డి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ బలం బలగంకార్యకర్తలే.

కబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా... ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరిస్తే తాట తీస్తాం... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాన్వాయ్ ని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం పరిధి, మహేశ్వరం మండల కేంద్రం లో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పర్యటన సందర్భంగా కొందరు కాంగ్రెస్ అల్లరి మూకలు ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తూ సబితా ఇంద్రా రెడ్డి కాన్వాయ్ ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, తిప్పి కొట్టిన సబితమ్మ సైనికులు, తోక ముడిచి దొడ్డి దారిన పరారవడం జరిగినది..కాంగ్రెస్ ప్రభుత్వము పాలన చేయటము చేతకాక అడ్డుకోవటాలు అక్రమ కేసులు లాంటి చిల్లర కార్యక్రమాలకు పూనుకుంటుంది. 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కాంగ్రెస్కు భవిష్యత్తులో ప్రజా క్షేత్రంలో ఉరికంభం ఎక్కక తప్పదు.. కాంగ్రెస్ నాయకుల్లారా మరొక్కసారి చెబుతున్నాం సబితమ్మ బలం బలగం కార్యకర్తలే ఇది గుర్తుపెట్టుకోండి,.. సబితమ్మ సైనికుల ధాటికి కాలగర్భంలో కలిసిపోతారు.

# ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ రక్తదానం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:





బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు వివిధ రకాల పండ్లతో కూడిన ఫ్రూట్ బాక్స్ లను పంపిణీ చేశారు. అత్యవసర సమయంలో రోగులను ఆదుకునేలా రక్తదానం చేశారు.అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ నివాసం వద్ద బాణా సంచా కాల్చి బారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే నాయకులు గండూరి ప్రకాష్ అని కొనియాడారు.పార్టీ రాష్ట్ర నాయకులుగా, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు విశేష సేవలు అందించారని అన్నారు.గండూరి ప్రీతం జోనా జ్ఞాపకార్థం పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు.నాయకులు గండూరి ప్రకాష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులను జరుపుకోవాలని, ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చక్రహరి నాగరాజు, వల్దాస్ జానీ, మోత్కూరి సందీప్, ట్రైసన్ శ్రీనివాస్,రాచకొండ కృష్ణ,ఎలుగూరి రామ్మూర్తి , నాగేశ్వరరావు,చాగంటి పండు, వల్దాస్ సాయి, హరీష్, రాజేష్, జలంధర్,సుదర్శన్, అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి: ఆకాష్ నాయక్ డిమాండ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్‌నగర్, జనవరి 9:శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాల ఆరాధ్య దైవం మాత్రమే కాకుండా, హిందూ ధర్మానికి ఆదర్శప్రాయుడు అని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ పేర్కొన్నారు. మీడియా ద్వారా మాట్లాడిన ఆయన, సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు..ఫిబ్రవరి 15న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఆధికారిక సెలవుదినంగా ప్రకటించాలి.ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించాలి.సేవాలాల్ మహారాజ్ గొప్పతనం.సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవంగా మాత్రమే కాకుండా, హిందూ ధర్మానికి పునాది వేశారు.ఆయన గిరిజనుల ఆచరణ విధానాలు, సన్మార్గం బోధిస్తూ, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.హింసను పాపంగా మరియు మత్తు, ధూమపానాన్ని శాపంగా పేర్కొంటూ, బంజారా సమాజంతో పాటు ఇతర కులాలకు కూడా ఆదర్శంగా నిలిచారు.బ్రిటిష్ పాలనలో బంజారా జాతి ఎదుర్కొన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.సెలవుదిన ప్రాముఖ్యత..దేశంలో 15 కోట్ల గిరిజనులు ఉన్నారనే పరిగణనలో, సేవాలాల్ మహారాజ్ జయంతిను అధికారిక సెలవుదినంగా ప్రకటించడం ద్వారా గిరిజనుల గౌరవం పెరుగుతుందని ఆకాష్ నాయక్ అభిప్రాయపడ్డారు. ఆయన మాటల ప్రకారం, సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటికీ సమాజానికి అవసరమని, ఆయన చూపిన మార్గం సమాజ సన్మార్గం అని పేర్కొన్నారు.ఆకాష్ నాయక్ డిమాండ్.ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని, సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఆధికారికంగా నిర్వహించాలని ఆకాష్ నాయక్ సూచించారు.

# ప్రజల గుండె చప్పుడు నేటి ప్రజావాణి

టి పి సి సి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.

ప్రజలకు ప్రభుత్వానికి ఆనకట్ట లాంటిది నేటి ప్రజావాణి బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.

బోడుప్పల్/ప్రజా గొంతుక 9. జనవరి 2025




సమాజంలో జరిగే స్థితిగతులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో వాస్తవాలను అద్దం పట్టే విధంగా నేటి ప్రజావాణి ముందు ఉంటుంది అన్నారు తోటకూర వజ్రేష్ యాదవ్. బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడంలో నేటి ప్రజావాణి దినపత్రిక ఒక్క అడుగు ముందుంది అన్నారు . అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ గురువారం తన నివాసంలో మేయర్ అజయ్ 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జొన్నరాజు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నేటి ప్రజావాణి దినపత్రిక నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారుఇంకా ఈ కార్యక్రమంలో దేవేంద్ర నగర్ ఫేస్ 2,మాజీ అధ్యక్షులు మల్లేష్ ,సోములు మహేష్,సుధాకర్ బీరప్ప నేటి ప్రజావాణి ప్రతినిధి బండ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అత్యుత్సాహం: దేప భాస్కర్ రెడ్డి

ప్రోటోకాల్, అధికార యంత్రాంగానికి సమాచారం లేకుండా ప్రారంభోత్సవంఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు వచ్చే కార్యక్రమంపై ఒంటెద్దు పోకడ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9 చిక్కిరి.శ్రీకాంత్





సబితా ఇంద్రారెడ్డి తీరుపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎప్పుడూ అధికార దాహం తప్పా... ఓ సిద్ధాంతం, ప్రోటోకాల్ తెలియదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం మండలం నాగారం పడమటి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సబిత అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం గ్రామపెద్దలకు, పంచాయతీరాజ్, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా హడావుడిగా ఓపెనింగ్ చేశారని దేప భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి వస్తానని చెప్పినా.... పెడచెవిన పెట్టి అధికారులకు సమాచారం ఇవ్వకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.5సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సబితాకు రాజ్యాంగాన్ని, అధికార యంత్రాంగాన్ని గౌరవించాలన్న సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కలెక్టర్ కు ఆరగంట ముందు చెప్పి ఎలా ప్రారంభోత్సవం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు మహేశ్వరం మండల నాయకులు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయతీలు, నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం పంచాయతీలకు నిధులు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నట్లు దేప భాస్కర్ రెడ్డి గుర్తుచేశారు. మాజీమంత్రి సబితకు శిలాఫలకాలపై ఉన్న ధ్యాస అభివృద్ధి, ప్రోటోకాల్ పై ఉండదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సబితకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాకముందే గ్రామస్థులు, కాంగ్రెస్ నేతలు కలిసి కొబ్బరికాయలు కొట్టి బిల్డింగ్ ప్రారంభించారు. మరోసారి మాజీమంత్రి సబితా ప్రోటోకాల్ పాటించకుండా... అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తే అడ్డుకుంటామని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించాయి.

# సమాచారం, అబిప్రాయం తెలపడం కోసం క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ సేకరణ

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం







స్కాన్ చేయండి పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయం తెలపండి .తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పోలీస్ స్టేషన్ ల యందు ఫిర్యాదుదారుల, బాధితులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రవర్తన, స్పందించిన విధానం, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్‌కోడ్ పద్దతిని గురువారం రోజున డి.జి.పి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి క్యూ ఆర్ కోడ్ పద్దతిని ప్రారంభించారు. డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి రామగుండం పోలీస్ కమీషరేటు పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఈ క్యూఆర్ కోడ్ కు సంబందించిన పోస్టర్ లను పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారి చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలి.ప్రతి పోస్టర్ ఏ 3 సైజ్ లో ఉండాలి.పోలీస్ స్టేషన్ గేట్‌లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్ స్టేషన్ వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలి క్యూఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన/వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత ఎస్ హెచ్ ఓ వహించాలి.పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌లు కనిపించేలా తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలి.ప్రజలకు సులభంగా కనిపించే/సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ళ వద్ద, జనసమీకరణ ఉన్నదే ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రజలు, ఫిర్యాదుదారులు,బాదితులు తమ అభిప్రాయాన్ని క్యుఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా తెలియచేయడం కోసం కమీషనరేట్, డిసిపి, ఎసిపి, సర్కిల్, ప్రతి పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లు, ఫేస్ బుక్ పేజీలు, ఇన్‌స్టాగ్రామ్ ట్విట్టర్ పేజీల లో ఈ క్యుఆర్ కోడ్ , దాని డైరెక్ట్ లింక్‌తో అప్‌డేట్ లను అప్లోడ్ చేయాలి అని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్ గురించి డిసిపి లు, ఎసిపిలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. క్యూఆర్ కోడ్ సంబందించిన మైంటెనెన్సు గురించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్/ తెలియజేసే అంశాలులి ఫిర్యాదులు/ పిటిషన్ ,ఎఫ్ఐఆర్ /ఫైర్, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు , పాస్ పోర్ట్ ధ్రువీకరణ,ఇతర అంశములు .ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ , పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్ ,పాస్‌పోర్ట్ ధృవీకరణ, పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన, ప్రవర్తనపై ప్రజల ,బాదితుల అభిప్రాయం నమోదు చేయబడుతుందని రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పోస్టర్లు ప్రధాన కూడళ్ళ వద్ద, జనరద్దీ గల ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై పిటిషనర్లు , బాధితులు తమ అభిప్రాయాన్ని సులభంగా అందించడానికి అవకాశం ఉంటుంది కావున పౌరులు ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని సిపి తెలిపారు.ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్స్ ,సిఐ లు ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లుర్ రవీందర్ ,చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ , శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, సిసి హరీష్ ,ఐటి కోర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి యే శరణం అయ్యప్ప

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



శ్రీ కంఠమహేశ్వర స్వామి సన్నిధానం స్వాముల మండల దీక్ష పూర్తి చేసుకున్ని గురువారం రోజు శబరిమలై యాత్ర కు బయల్దేరడం జరిగింది ఈ సందర్భంగా 48 రోజులు నిత్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ అన్న ప్రసాద దాతలు మీసాల రవి,నెల్లికంటి హరిప్రసాద్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్,ముదిగొండ మహేష్‌లి లకు సన్నిధాన స్వాములు చిరు సన్మానం చేసి ఆశీర్వాదాలు అందించారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్షపరులకు అన్న ప్రసాదం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని కోనియడారు.ఈ కార్యక్రమంలో ఆకుల ఉప్పలయ్య పబ్బు శ్రీనివాస్ గౌడ్ ఊదరి లింగస్వామి పల్లెకాడు దర్శన్ ఊదరి తిరమలేష్ దోనూరి మల్లారెడ్డి బుర్ర మహేష్ వెయ్యల బ్రహ్మయ్య దౌడి లింగస్వామి బుర్ర శివ కుమార్ ముద్దం చింటు సాయి సోమరాజు రాకేష్ శివ లింగస్వామి మహేష్ ప్రకాష్ శశి ప్రణయ్ ఉదయ్ కిరణ్ మణితేజా అభి శివతేజ్ స్వాతి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## శివంపేట మండల బిజెపి అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన పెద్దపల్లి రవి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 9:



మెదక్ జిల్లా.శివంపేట మండల బీజేపీ మండల నూతన అధ్యక్షునిగా పెద్దపులి రవి ని రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా ఎన్నికల ఇన్చార్ మీసాల చంద్రయ్య మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నియమించడం జరిగింది. తనపై నమ్మకంతో ఇచ్చిన మండల అధ్యక్ష పదవిని మరింత పేరు ప్రఖ్యాతి తెచ్చే విధంగా వ్యవహరిస్తానని తెలిపిన పెద్దపులి రవి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి పార్టీని బలోపేతం దిశగా పనిచేసే కార్యకర్తలను నాయకులను కలుపుకొని పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పార్టీ నాయకులకు పెద్దపులి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ లోజెడ్పిఎచ్ఎస్కొయ్యలగూడెం విద్యారల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం వారు నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో చౌటుప్పల్ మండలం జెడ్పిఎచ్ఎస్ కొయ్యలగూడెం పదవ తరగతి విద్యార్థులు సాయి సంజన రెండవ స్థానం, అలేఖ్య మూడో స్థానం, సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సల్వాది దుర్గయ్య జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. వారిని ప్రోత్సహించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో (బి.టీ) సి.సి పలు అభివృద్ధి కార్యక్రమాలకై 43.37 కోట్లతో ఏకగ్రీవ తీర్మానం ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

ప్రజా గొంతుక బోడుప్పల్ 9 జనవరి 2025




బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశము నిర్వహించనైనది. ఈ సమావేశములో పలు డివిజన్ లలో నూతన డ్రైనేజి నిర్మాణములకు, నూతన (బి. టి,) సి. సి. రోడ్ల నిర్మాణములకు పలు అభివృద్ధి కార్యక్రమములకు సుమారు 43.37 కోట్ల రూపాయలతో పనులకు ఏకగ్రీవముగా ఆమోదం తెలపడం జరిగినది.ఈ సమావేశములో స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, పాల్గొనడం జరిగింది. ఈ సమావేశములో కమీషనర్ జి. రామలింగం,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ పాలక సంస్థ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన

భువనగిరి జనవరి 9 ప్రజా గొంతుక ప్రతినిధి.



శుక్రవారం. ఉదయం 8:30గం.లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైకుంట ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకుంటారు 11:00గం.లకు భువనగిరి బస్టాండ్ లో నూతన సెటిల్ బస్సు సర్వీసులు భువనగిరి బస్టాండ్ నుండి ఉప్పల్ క్రాస్ రోడ్డుకు ప్రారంబిస్తారు. 12:30గం.లకు రావిభద్రారెడ్డి గార్డెన్స్ లో భువనగిరి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ/ %జవీ=ఖీ% చెక్కులు పంపిణీ చేస్తారు.

## విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలి.పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,లైసెన్స్ లేకుండా మైనర్స్ వాహనాలు నడపరాదని, అది చట్టప్రకారం నేరం అని సూచించారు. మీ తల్లితండ్రులు, మీ కుటుంబం లో, బంధువులు, పెద్దవారు వాహనాలు నడిపేటప్పుడు సీటుబెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అదేవిధంగా మద్యం తాగి, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని మీరు వారికి చెప్పాలని వారికి అవగాహనా కల్పించాలని సూచించారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్ పై రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జహీద్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్ ఓ ప్లాంట్ మరమ్మతుకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం.

ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజురాబాద్..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన 1986 -88 బ్యాచ్ కు సంభందించిన ఎంపీసీ, బిపిసి విద్యార్థులు కలిసి మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు.ఇటీవల అట్టి బ్యాచ్ కు సంభందించిన వేల్పుల రత్నం కళాశాలను సందర్శించారు,ఈ క్రమంలో కళాశాలలో శితిలావస్థలోవున్న ఆర్ ఓ వాటర్ ను గమనించి,వారియొక్క అధ్యక్షులతో చర్చించి అట్టి ఆర్ ఓ వాటార్ ప్లాంట్ పునరుద్దరణ కు గాను కాలసిన మొత్తాన్ని మిగతా సభ్యులతో కలిసి గురువారం రోజున కళాశాలకు వచ్చి 25000/- లను చెక్కు రూపేణా కళాశాల ప్రిన్సిపాల్ వి.అంజనేయరావు కి అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ వి అంజనేయరావు మాట్లాడుతూ మీ యొక్క ఆర్థిక సహాయం వల్ల కళాశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందజేసినవారు గా, ముందు తరాలకు ఆదర్శవంతంగా ఉంటారు అని,కొనియాడి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమం లో మైత్రి వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సురేందర్ రెడ్డి,కార్యదర్శి జి.రవీందర్,బండ.శ్రీనివాస్, గోస్కుల.శ్రీనివాస్,వేల్పుల.రత్నం,మిగతా సభ్యులు పాల్గొన్నారు.వీరందరికీ కళాశాల అధ్యాపక సెక్రటరీ జి.తులసిదాస్,అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు,మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటో కార్మికుడు సాంబయ్య మరణం తీరని లోటు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి

నవీన్:ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆటోడ్రైవర్ లాసాని సాంబయ్య దశదిన కార్యక్రమం గురువారం 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో జరిగింది అతని నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీం మాజీ ఆటో యూనియన్ అధ్యక్షుడు అడుప మహేష్ సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబాన్ని మనోధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి ప్రసాద్,ఉపాధ్యక్షుడు మిత్తుల వేణు,హనుమకొండ కుమార్,రాజేష్ కన్న,టీ.రమేష్,జంగం సురేష్,కేతిరి వెంకన్న,గంధం శ్రీనివాస్,పస్తం యాకయ్య,త్రీకోవెల రమేష్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్టుగా ఉన్న ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ చిన్న కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యవర్గ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడుతూ చౌటుప్పల్ నుండి సంఘం వరకు డబ్బులు రోడ్డు పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న నేటి కూడా పనులు పూర్తి చేయడం లేదు రాత్రి పగలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు రోడ్డుకు ఇరువైపులా తవ్వి కంకర పోసి వదిలేశారు రోడ్డు దిగి మళ్లీ రోడ్డు పైకి బైకులు గాని వాహనాలు స్కిడ్ అయి ప్రమాదాలు జరిగి అవిటి వాళ్ళు అవుతున్నారు ఎప్పుడు పది పదిహేను రోజులు పని స్టార్ట్ చేసి వదిలేసి వెళుతున్నారు ఇప్పటివరకు ఎంతోమంది ప్రమాదాలకు గురై చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వము పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారు వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## పెబ్బేరు పట్టణంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక: పెబ్బేరు



పట్టణంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న వనపర్తి గౌరవ ఎమ్మెల్యే శ్రీతూడి మేఘా రెడ్డి గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం స్థాపించిన వనపర్తి జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ త్వరలోనే తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ఇంటి వద్ద ప్రభుత్వ పథకాలతో మేము ఆదుకుంటామని ఇక్కడి హాస్టల్లో మీరు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. తన జన్మదిన వేడుకలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షునిగా గూడూరు సందీప్నర్సంపేట మండల రూరల్ అధ్యక్షులుగా అంబేద్కర్






ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వం -2024 లో భాగంగా నర్సంపేట ఎన్నుకున్న నర్సంపేట పట్టణ అధ్యక్షునిగా గూడూరు సందీప్ నర్సంపేట మండల రూరల్ అధ్యక్షులుగా తనుగుల అంబేద్కర్ నియమించినట్లు బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ తెలిపారు మా ఎన్నికకు సహకరించిన బిజెపిబూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు మరియు పార్టీ నాయకులకు అలాగే నాపై నమ్మకం వుంచి నన్ను నియమించిన వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ రావు , బిజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి , బంగారు శృతి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అందరికీ పేరు పేరున నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## అయ్యప్పస్వామి సన్నిధిలో కార్తిక్ రెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9 చిక్కిరి శ్రీకాంత్



బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల.కార్తిక్ రెడ్డి ఇరుమేలి నుండి పెద్దపాదం కాలినడక మార్గంలో నడిచి వెళ్లి శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శబరిమల అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కృప అందరి పైన ఉండాలని కోరుకుంటూ మీ కార్తీక్ రెడ్డి

# పార్టీ ఆఫీసులపై దాడులు సరైనవి కావు: బోసుపల్లి ప్రతాప్

బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు ప్రజా గొంతుక /, రంగా రెడ్డి జిల్లా బ్యూరో





హైదరాబాద్, నాంపల్లి:మంగళవారం నాడు బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు రాళ్లతో దాడి చేయడం పై బీజేపీ సీనియర్ నాయకులు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చ ఆఫీస్ ఇంచార్జ్ నందరాజ్ ఈ దాడిలో గాయపడటంతో బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, యెంకనోళ్ళ వెంకటేష్, విట్యాల నరసింహ ఆయనను పరామర్శించారు.బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి తీవ్ర వెన్నుపోటు అని ఖండించారు.రాజకీయ పార్టీలు పరస్పరం విమర్శించుకోవచ్చు కానీ, భౌతిక దాడులు, పార్టీ ఆఫీసులపై దాడులు అసహ్యకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై, ప్రజలను పక్కదారి మళ్లించేందుకు ఈ దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు.ప్రజల కోసం పట్టుబట్టిన పార్టీగా బీజేపీ, ఎలాంటి దాడులకూ దిగజారదని స్పష్టం చేశారు.యెంకనోళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ..దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని అన్నారు.బీజేపీ నాయకులు ప్రజల కోసం పోరాడుతూనే ఉంటారని, కాంగ్రెస్ పార్టీ యొక్క అబద్ధపు హామీలను బయటపెడతామని తెలిపారు.“బీజేపీ ఒక క్రమశిక్షణ కల్గిన పార్టీ, కాంగ్రెస్ గుండాలకు భయపడదు. అవసరమైతే నేషనల్ ఎస్సీ కమిషన్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్తాం” అని అన్నారు.”బీజేపీ దాడులు చేయాలనుకుంటే కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో నిలవలేని పరిస్థితి ఉత్పన్నమవుతుందని” వెంకటేష్ హెచ్చరించారు.”కానీ బీజేపీ సిద్ధాంతం ప్రజాస్వామ్యానికి అనుగుణంగా ఉంటుంది” అని అన్నారు.ఈ దాడి ఘటనను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు మరియు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

నీళ్ళలో చేపలా ప్రజా సంఘాలునాయకత్వం పని చేయాలి ప్రజా సంఘాల ప్రాక్షన్ కమిటీ ల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి నీళ్లలో చేపలా ప్రజాసంఘాలు నాయకత్వం పనిచేయాలని ఎం సిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల ఓంకార్ అన్నారు. హైదరాబాద్ బాగ్ లింగం పల్లి లోని ఓంకార్ భవన్ లో కామ్రేడ్ వనం సుధాకర్ అధ్యక్షతన యంసిపిఐ(యు) ప్రజా సంఘాల రాష్ట్ర స్థాయి ప్రాక్షన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రజా సంఘాల కార్యకర్తలు నీళ్ళలో చేపల లాగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాల ను నిర్మించాలని పిలుపు నిచ్చారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ని ప్రభుత్వ రంగం ను నిర్వీర్యం చేసి ప్రైవేటు రంగం ను ప్రోత్సాహించి ప్రజలపై అనేక రకాల దోపిడీ కి రాచబాట వేస్తున్నది అని అన్నారు. రూపాయి విలువ దినం దినం పతనం కావడం వలన దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఆకాశం అంటి, ప్రజలు కొనుగోలు శక్తి పడి పోయి పేదరికం, నిరుద్యోగం, అసమానతలు విపరీతంగా పెరుగుతోంది అని, నేడు విద్య, వైద్యం, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతుంది అని వీటికి వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాల ప్రజా ఉద్యమాలను నిర్మాణం నకు పూనుకోవాలి అని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలిపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులు చెపుతూ, గత బి ఆర్ యస్ పాలకులు చేసిన అప్పులు తీర్చలేని, వడ్డీ లకు అప్పులు తెస్తున్నాం అని చెపుతూ ఈ ఏడాది కాలంలో ఒక లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి పాలన చేస్తున్నారని అప్పులు తీర్చటానికి, చేసిన వాగ్దానాలను అమలుచేయడం కోసం రాష్ట్రంలో ఉన్న సంపన్న వర్గాల పై అభివృద్ధి పేరుతో పన్ను వేసి అదే విధంగా ఇంకా అనేక ఆదాయ మార్గాలు ఉన్నప్పటికీ పాలకులు చొరవ చూపటం లేదు అని వీటిన్నింటిపై ప్రజల్లోకి వెళ్లి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, మంద రవి, వి. తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగాల రాగసుద, మైదం శెట్టి రమేష్, కుసుంబ బాపురావు, అంగడి పుష్ప, కన్నం సంధ్య, తాండ్ర కళావతి, తుడుం అనిల్ కుమార్, తాండ్ర కళావతి, గడ్డం నాగార్జున, కన్నం వెంకన్న, గాదె మల్లేష్, మాలోతు జబ్బార్ నాయక్, ఈ, కిష్టయ్య పాల్గొన్నారు

# ఉపాధి హామీ జాబ్ కార్డుకు సంబంధం లేకుండా భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

/తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉపాధి హామీ జాబ్ కార్డుకు సంబంధం లేకుండా ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.గురువారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కాడ ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని వారు కోరారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా అర్హత ఉన్న జాబు కార్డు దారులతోపాటు వలస కార్మికులకు, కూలీ పని చేసుకుని బతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని వారు సూచించారు. జాబు కార్డు ఆధారంగా లబ్ధిదారులను గుర్తిస్తామంటే చాలామందికి వివిధ కారణాల చేత జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని దాని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడం అనేది కరెక్ట్ కాదని ఈ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామాలలో సభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, గిరిజన, మహిళ, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశము ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. గతంలో ప్రభుత్వము పేదలకు గుట్టలు, చెట్లు, పుట్టలు ఒక్కొక్కరికి ఎగరమో, అరెకరమో భూమి ఇచ్చిందని వారందరి కూడా 12వేల రూపాయల స్కీమును అమలు చేయాలని, ఐదు పది గుంటల భూమి ఉన్నవారికి కూడా ఇవ్వాలని అన్నారు. వివిధ కారణాలు చూపి భూమి లేని పేదలకు ఈ స్కీమును అందకుండా చెస్తే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని నర్సింహ హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య పాల్గొని మాట్లాడగా. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బోయే యాదయ్య, మండల కమిటీ సభ్యులు మీసాల శ్రీను, యాట ముత్యాలు, యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి దారులు వేసే శాంతి కొరకు పోరాడాలి

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రగతికి దారులు వేసి శాంతి కొరకు పోరాడాలని అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఒకవైపు కొనసాగిస్తుంటే మరోవైపు సామ్రాజవాద దోపిడి శక్తులు యుద్ధాలను వ్యాపారంగా చేసుకుంటూ ప్రపంచాన్ని ప్రపంచ శాంతియుత సహజీవన విధానానికి దూరం చేస్తున్నారని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే వి ఎల్ పునరుద్ఘాటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు తొగటి మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తే నాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం రష్యా ఉక్రేణ మధ్య జరుగుతున్న యుద్ధం వలన ప్రపంచానికి నష్టమే గాని ప్రగతికి దారులు వేసే చర్యలు కావని మేధావులు, అభ్యుదయవాదులు శాంతికాముకులు ప్రగతిశీరులంతా ఐక్యంగా యుద్ధాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని ప్రపంచశాంతి సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యవాదులు శాంతికాముకులు ప్రజాస్వామ్యం సెక్యులరిజ%శీ%, రాజ్యాంగ విలువలో పరిరక్షణ కోసం మతసామరస్యం కోసం భావన ప్రకటన స్వేచ్ఛ మానవ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూ ప్రపంచ శాంతి సాధన కోసం అంత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి పోల గాని రవి, జిల్లా కార్యదర్శి గుగులోతు రాజారాం, బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు న్యాయం భోజనం అందించాలి

/ఎస్ఎఫ్ఐ నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు: గౌతమ్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో హైస్కూల్ మధ్యాహ్నం భోజనం సర్వే నిర్వహించడం జరిగింది. విద్యార్థులను కలిసి వాళ్ళ సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి ప్రోటీన్ భోజనం అందించాలని మెనూ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న బిల్స్ తక్షణమే రిలీజ్ చేసి మధ్యాహ్న భోజనం విషయంలో న్యాయం చేయాలన్నారు.పెండింగ్లో ఉన్న బిల్లులు రాకపోవడంతో వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిలకరాజు శివ, వరకాల విఘ్నేష్, కె మహేష్ , కె అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ మంత్రి హరీష్ రావు సహాయంతో బాధితురాలికి న్యాయం చేస్తాం

జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్: ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సిద్దిపేట జిల్లా పాములపర్తి మండలం మర్కు గ్రామానికి చెందిన బాధితురాలు కమ్మరి భారతమ్మ, భర్త లేట్ వెంకటరమణసయ్య వ్యవహారంలో న్యాయం చేయించేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్, వారి టీం సభ్యులు ఈరోజు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాస గృహంలో వినతిపత్రాన్ని సమర్పించారు.భారతమ్మకు సంబంధించిన సర్వే నంబర్ 600, 61 నెంబర్లలో ఉన్న 5 ఎకరాలు 21 గుంటలు భూమి, కొండపోచమ్మ సాగర్ నిర్మాణంలో పోయింది. భూమికి నష్టపరిహారంగా ప్రతి ఎకరానికి ?12 లక్షల చొప్పున రూ. 60 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ గొల్లపల్లి మల్లేష్ గౌడ్, తప్పుడు పత్రాలు సృష్టించి ?64 లక్షలు పొందారని హుస్సేన్ పేర్కొన్నారు.భారతమ్మ గతంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు పత్రాలు సమర్పించినప్పటికీ, సమస్యకు పరిష్కారం దొరకలేదని తెలిపారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే కూడా బాధితురాలికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు తెలంగాణ రాష్ట్ర నెంబర్ అలవాల మహేందర్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కందికొండ గిరిజ, శేరిలింగంపల్లి రేణుక, ఉప్పల్ నియోజకవర్గం అశ్విని నాగపురి, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ శివశంకర్, బాధితురాలు భారతమ్మ, మరియు ఇతరులు పాల్గొన్నారు.ఈ సమస్యను సత్వర పరిష్కరించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు తన పూర్తి సహకారాన్ని అందిస్తారని, బాధితురాలికి న్యాయం చేయడానికి అన్ని మార్గాలను అన్వేషిస్తామని హుస్సేన్ హామీ ఇచ్చారు.

# మంచిర్యాల బి జె పి పట్టణ అధ్యక్షునిగా ఆమిరిశెట్టి రాజు కుమార్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల




పట్టణ కేంద్రానికి చెందిన ఆమిరిశెట్టి రాజు కుమార్ ని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ అధ్యక్షునిగా జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబెల్లి రఘునాథ్ కి ధన్యవాదాలు. భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి యువమోర్చాలో వివిధ హెూదాల్లో పనిచేస్తూ మంచిర్యాల యువమోర్చా పట్టణ అధ్యక్షునిగా,మరియు జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా, తదనంతరం రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యునిగా పనిచేసిన నన్ను నా యొక్క సేవలను పార్టీ గుర్తించి నాకు ఈ అవకాశాన్ని కల్పించటం పట్ల పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది అనేదానికి నిదర్శనమే ఈరోజు నా యొక్క ఎన్నిక అని అన్నారు. నాకు ఇచ్చినటువంటి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ మంచిర్యాల పట్టణంలో పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోతే వాటి మీద కూడా పోరాటం చేస్తామని తెలియజేశారు. బి జె పి పార్టీని పట్టణంలో ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికలలో మంచిర్యాల పట్టణంలో బి జె పి విజయం సాధించేలా మా నాయకుల మార్గదర్శకత్వంలో కృషి చేస్తానని ఆన్నారు.



## త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు: కేఎల్ఆర్

గత పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగింది.
పెన్షన్లు మంజూరు అయ్యేలా చూడాలని కిచ్చెన్నకు వినతి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9 చిక్కిరి.శ్రీకాంత్



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నామని మాజీఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతుబంధు, పెన్షన్లు ఇస్తామన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్స్, అన్ని బకాయిల చెల్లింపులు చేసేలా ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చర్యలు చేపడుతున్నారని చెప్పారు.అనారోగ్యంతో ఉన్న మహిళను వెంటనే ఆస్పత్రిలో చేర్చి బాగోగులు చూడాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.రోడ్లు, డ్రైనేజీ బాగు చేయాలని మామిడిపల్లి నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన కేఎల్ఆర్... అధికారులతో మాట్లాడి సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దాలని కోరారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నాచిన పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన నాచనపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజు సాంబాచారి కుటుంబానికి నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున పదివేల 10000రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు గ్రామ కార్యదర్శి వేముల రవీందర్ రెడ్డి మరియు గ్రామ పార్టీ నాయకులుకొమ్మెర మల్లన్నశ్రీరామోజు రమేష్ శ్రీరామోజు రాకేష్ కొమ్మెర దామోదర్ పాల్గొన్నారు

## మిర్యాలగూడ చేనేత సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా : జనవరి:09

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలో నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించబడినది ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి మలిగిరెడ్డి లింగారెడ్డి కాకునూరి నారాయణ గౌడ్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి వెంపటి శ్రీను కుందూరు రాజేందర్రెడ్డి మైనార్టీ నాయకులు బాబుద్దిన్, అన్వర్ ఉద్దీన్ చల్లమట్టరెడ్డి. పద్మశాలి సంఘ నాయకులు రాష్ట్ర నాయకులు ఉన్న కైలాస నేత మిర్యాలగూడ చేనేత సంఘ డైరెక్టర్ గడ్డం రమణయ్య పద్మశాలి సంఘం సలహాదారు రవీందర్ సుధాకర్ ఐటి పాముల శంకర్ గడ్డం లింగయ్య కృష్ణయ్య స్థానిక నాయకులు జూపల్లి శ్రీనివాస్ ఎడవల్లి సోమశేఖర్ నకిరేకంటి సైదులు మాదిగ పాండు నాయక్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజారామస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





## బిజెపి మండల అధ్యక్షుడిగా పెద్దపులి రవి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జనవరి 9 :

మెదక్ జిల్లా. శివంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా పిలుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి రవి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమస్త గత ఎన్నికల్లో భాగంగా గురువారం ప్రకటించిన బిజెపి అధ్యక్షుల జాబితాలో పెద్దపులి రవిని నియమిస్తూ ఎన్నికల ఇన్చార్జి మీసాల చంద్రయ్య నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపులి రవి తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన అధ్యక్ష పదవికి తూచా తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రెండవసారి శివంపేట మండల బిజెపి అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో మండల బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు పెద్దపులి గారికి తెలిపారు జరిగింది.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని



గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. తరగతీ గదులు,వాష్ రూమ్స్, భోజన శాల పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారువాష్ రూమ్స్ నీటిగా లేకపోవడం తో స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపి గడ్డం వంశి క్రిష్ణ .చదువుతో పాటు భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సంధ్బంగా వంశి మాట్లాడుతూ,పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలనీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.నేటి పిల్లలే రేపటి మన దేశ భవిష్యత్ఎద్యుకేషన్ బాగుంటే దేశం బాగుంటుంది,అభివృద్ధి చెందుతుంది.ఈ మధ్య ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టల్స్ విజిట్ చేయడం జరిగిందని అన్నారు.పిల్లలు జీవితం బాగుండాలని పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉంచి హాస్టల్స్ లో జాయిన్ చేస్తారని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.పాఠశాలలోని కొన్ని సమస్యలు స్కూల్ యాజమాన్యం ఎంపి దృష్టికి తీసుకురాగ స్పందించిఎంపి ల్యాడ్స్ నుంచి నా సహాయ సహకారాలు అందించి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.

## భారతీయులందరికీ ప్రసవ దినోత్సవ శుభాకాంక్షలు.. చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 9

ఏ దేశమేగినా స్వదేశంపై మక్కువ చూపుతూ ఖండాంతరాలల్లో భారత ఖ్యాతిని పెంచుతున్న ప్రవాసులు.... ప్రవాసుల పెట్టుబడులు. ఆలోచనకు వేదిక కావడమే కాదు. ప్రవాసి ప్రజావాణితో గల్ఫ్ కార్మిక సంక్షేమానికి కూడా గుర్తుచేస్తుంది శ్రీకాంత్ మాట్లాడుతూ:- ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న భారతీయుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... జనవరి 9వ తేదీన ప్రతి సంవత్సరం ఈ యొక్క కార్యక్రమం ప్రభుత్వం తెలంగాణ వేదికగా ప్రవస్ ప్రజావాణి లాంటి వినూత్న కార్యక్రమాలు గల్ఫ్, ఇతర దేశాలలోని ఉన్న కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని కోరుకుంటూ..... ప్రవాస దినోత్సవ శుభాకాంక్షలు



## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెర్ లో మండల విద్యార్థి కి మొదటి స్థానం

సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫెర్ లో స్థానం
ప్రజా గొంతుక జనవరి 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలం లోని జగన్నాదపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థి ఇనుకుర్తి ప్రణీత్ తండ్రి ఇనుకుర్తి రాము.రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెర్ లో మొదటి స్థానం ను సాధించి ప్రతిభను చాటారు.ఈ విద్యార్థి ని తెలంగాణ రాష్ట్రము నుండి జాతీయ స్థాయి లో సౌత్ ఇండియా లెవల్ లో జరుగు సైన్స్ ఫెర్ కు ఎంపిక అయినాడు.ఈ నెల 7,8,9 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన కార్యక్రమం లో నేచురల్ ఫామింగ్ ( సేంద్రియ పద్దతి లో అగ్రికల్చర్ సాగు ) విభాగం లో రాష్ట్ర స్థాయి లో ప్రధమ విజేతగా విద్యార్థి ఇనుకుర్తి ప్రణీత్ నిలిచారు.తను తయారు చేసిన విభాగం ద్వారా ప్రజలకి సేంద్రియ పద్దతి లో సాగు విధానం దాని వలన కలుగు లాభాలు,అర్యోగం మేలు ఎలా ఉంటుందో తెలియ చేసి తన ప్రతిభను చాటుకున్నాడు.పాఠశాల గ్రైడ్ టీచర్ మందారి సారలమ్మ కు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి ఆనిరుథ్ రెడ్డి అవార్డు అందించారు.



## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను ఆవిష్కరించిన

నందికొండ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముఖ్య సలహాదారుడు- అదాసు విక్రమ్,
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా : జనవరి: 09

గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో సభావత్ తండా లో ఈనెల 11 వ తారీకు నుంచి ప్రారంభమయ్యే ఎస్ పి ఎల్ 3 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను ఆవిష్కరించిన నందికొండ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముఖ్య సలహాదారుడు అదాసు విక్రమ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తాయని నేటి యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు, టోర్నమెంట్ ఆర్గనైజర్ సైదాచారి మాట్లాడుతూ సబవత్ తండా గ్రామంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి ప్రతి ఒక్క గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మైలపల్లి రమణ ,గోపాల ఆదాము, సాయి, యశ్వంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి...

ఎస్ ఐ. దీకొండ రమేష్. ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఎస్ ఐ. దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సిరికొండ సుధాకర్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల,వలిగొండ మండలం భూనిర్వాసిత రైతులు చౌటుప్పల్ ఆర్డీవో కి తమ సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడానికి రైతులు వెళ్లగా పోలీసులు అడ్డగించారు, తదుపరి భూనిర్వాసితులు పోలీసులతో వాగ్వాదం చేసి ఆఫీసు లోపలికెల్లగా ఆర్డీవో లేని సందర్భంలో ఆర్డిఓ ఆఫీస్ లో భూ నిర్వాసిత రైతులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్ అర్ అలైన్మెంట్ ని ఓ ఆర్ ఆర్ నుండి 28 కె ఎం చేయడం వలన ప్రభుత్వానికి వచ్చి లాభమేంటి, 40 కిలోమీటర్లు చేస్తే వచ్చే నష్టం ఏంటి చెప్పాలని, అటవీశాఖ భూమి తీసుకుంటే ఆ భూమిలో ఉండే మొక్కలు పోవడం వలన వలన పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని పోయిన దానికి నాలుగు రెట్లు చెట్లు భూమిని రాష్ట్ర ప్రభుత్వము అటవీశాఖకు కేటాయించినప్పుడు, రైతులు కోల్పోతున్న భూములకు ఎందుకు భూములను కేటాయించడం లేదని, వ్యవసాయం వలన ఏమన్నా పర్యావరణ దెబ్బతింటుందా? రైతులేమన్న వ్యవసాయ భూములలో ఫార్మా కంపెనీ లని నడుపుతు కాలుష్యాన్ని వెదజల్లుతున్నారా అని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కోసం రాష్ట్ర మొత్తంగా సుమారుగా 12000 ఎకరాలు సేకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరానికి నష్టపరిహారం రెండు కోట్లు ఇచ్చిన 24 వేల కోట్లు మాత్రమే అవుతుందని, మూడు లక్షల కోట్ల బడ్జెట్ను కలిగిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం 24 వేల కోట్ల రూపాయలని నష్టపరిహారం కింద కేటాయించలేని పరిస్థితిలో ఉందా అని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు చిన్నాచితక రైతు కుటుంబాల జీవితాలతో ఆడుకుంటుందని వాపోయారు మరియు త్వరలో ఉమ్మడి నల్లగొండ మెదక్ జిల్లాల వేలాది భూనిర్వాసి రైతులతో పెద్ద ఎత్తున భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం చేయబోతున్నామని అన్నారు.రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, దెబ్బేటి రాములు గౌడ్ లు మాట్లాడుతూ భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని,2013 చట్టం ప్రకారం భూనిర్వాసితులలో 80% భూమి ఇచ్చుటకు అంగీకారం తెలపాలని, కానీ 20 శాతం రైతులు కూడా అంగీకారం తెలపని ఈ ట్రిపులర్ అలైన్మెంట్ అశాస్త్రీయమని, త్రిపుర అలైన్మెంట్ ని 40 కిలోమీటర్లకు మార్చాలని,రాష్ట్ర ప్రభుత్వము,ప్రభుత్వ అధికారులు రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ఇట్లనే ముందుకు తీసుకెళ్తే భూ నిర్వాసితులు తిరగబడతారని, మరో లఘచర్లకు దారితీస్తుందని,సావడానికి అయిన సిద్ధమే గాని భూములు ఇవ్వమని స్పష్టం చేశారు, తదుపరి భూనిర్వాసులందరూ ఎన్ ఎచ్ 65 రోడ్డు పైన బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చి రెడ్డి,భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్,దబ్బేటి రాములు గౌడ్ ,సంద గళ్ళమల్లేష్ గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, జాల మైసయ్య, జాల నరసింహ, జాల జంగయ్య యాదవ్, జాల భారతమ్మ, బుచ్చమ్మ పార్వతమ్మ, భార్గవి, జయమ్మ లక్ష్మమ్మ,గుండెబోయిన వేణు, గుండెబోయిన పద్మమ్మ ,పంకర్ల యాదయ్య యాదవ్, ఏసి రెడ్డి దామోదర్ రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాగవెల్లి దశరథ గౌడ్, తోలిపురం జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, కొప్పుల యాదిరెడ్డి,వల్లూరి భోగయ్య, మంద ప్రభాకర్ , మంద జనార్దన్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## జాతీయ స్థిర విద్యుత్తు దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




9 జనవరి 2025 రోజున చౌటుప్పల మండల కేంద్రంలోని పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల విద్యాలయం లో జాతీయ స్థిర విద్యుత్తు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి గురువా రావుప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో ప్రజ్ఞా విశేషాలను అభివృద్ధి పరచుటకు ఈ కార్యక్రమాలు దోహదం చేయనని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవాని అధ్యక్షత వహించారు. పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్ పర్సన్ పాలకూర మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యుత్తును పొదుపుగా ఉపయోగిస్తూ రేపటి తరానికి అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈక్విజ్ కార్యక్రమంలో 36 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్ గా ప్రముఖ సాహితీవేత్త బ డుగు శ్రీరాములు వ్యవహరించారు. వివిధ అంశాలపై 54 ప్రశ్నలు అడగడం జరిగింది.బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ రాధా గారు నగదుపారితోషికముతో పాటు బహుమతులు అందజేయడం జరిగింది.కార్యక్రమ సమాపన ఉత్సవంలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ రాధ మాట్లాడుతూ విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం జ్ఞాన వికాసం శాస్త్రీయ వికాసం పెంపొందడానికి ఈ క్విజ్ కార్యక్రమాలు ప్రజ్ఞాపాటవ పోటీలు ఉపయోగపడని విద్యార్థినిలకు తెలిపారు పాల్గొన్న ప్రతి విద్యార్థినికి వ్యక్తిత్వ వికాస పుస్తకాలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో ప్రమీల సునీత వీణ పద్మ అనిత కవిత బి సునీత సల్మా ,జరీనా తదితర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రూ.3 కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు....శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 09 (ప్రజాగొంతుక):





సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని విప్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్, మియాపూర్, గచ్చి బౌలి, కొండాపూర్ డివిజన్ లోని పలు కాలనీలలో రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి, శ్రీకాంత్, గంగాధర్ రెడ్డి, హమీద్ పటేల్ లతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం శంకుస్థాపనలు చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, హెచ్ ఎమ్ టి స్వర్ణపూరి కాలనీ, కృషి నగర్ కాలనీ లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్, సురక్ష ఎనక్లేవ్, శుభోదయ కాలనీ, వేముకుంట కాలనీల లో, గచ్చి బౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజేఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్..

పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ అజారుద్దీన్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 09 (ప్రజాగొంతుక):



చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎంపీ శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ లతో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయమని టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, ఖోఖో, క్రికెట్ మరియు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది. పిల్లలలో దాగిన సృజనాత్మకతను వెలికి దీయడానికి ఎంతగానో తొడపడుతుందని అన్నారు. పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా మరియు సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ ఇసాక్ లజర్స్, ప్రిన్సిపాల్ కమర్ జాన్ ఇసాక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించిన పుష్పగిరి పిఠాదిపతి విద్యా శంకర భారతి మహాస్వామి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శ్రీ బాలకృష్ణ గురుస్వామి గారి గోరక్షణ మహా పాదయాత్రను శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి వారు పుష్పగిరి పీఠాధిపతి వారి కరకమలములచే జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులను గో ప్రేమికులను ఉద్దేశించి అనుగ్రహ భాషను చేశారు గోమాతను రక్షించుకో లేకపోతే గండం పొంచి ఉంటుందని తక్షణమే గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని గోమయం గోవు పాలు గోవు పెరుగు నెయ్యి పంచగవ్యాల విశిష్టతను తెలియజేశారు పంచగవ్యాలతో అనేక రోగాలను తొలగించుకోవచ్చని గోమాతను పెంచుకున్న ప్రాంతంలో సుభిక్షత ఏర్పడుతుందని గోవులో సకల దేవతలు కలిగి ఉంటారని ముఖ్యంగా గోవు పొదుగులో మహాలక్ష్మి అమ్మవారు ఉంటారని ఇలా గోవిష్ఠతను భక్తులకు తెలియజేశారు బాలకృష్ణ గురుస్వామి గారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి మోగుదాల రమేష్ గౌడ్ సాహితీ దంపతులు సుర్వి నర్సింహా గౌడ్, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు గారు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు, తూర్పాటి శంకర్ గురుస్వామి చింతల సాయిలు స్వామి అంతటి రాము గౌడ్ స్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి పెద్ద గౌడ్ రమేష్ గౌడ్, డాక్టర్ అనిల్ స్వామి, పల్సం రాజేష్ గౌడ్, చౌటుప్పల వివిధ పార్టీల నాయకులు కంచరకుంట్ల గోవర్ధన్ రెడ్డి దూడల బిక్షం గౌడ్ బిక్షమాచారి ఉడువు వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, భాగ్యనగరం నుండి మరియు చౌటుప్పల్ ప్రాంతం నుండి ప్రముఖ గో సేవకులు గోభక్తులు వివిధ సంఘాల నాయకులు హిందూ బంధువులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పోలోజు శ్రీలత, బొబ్బిళ్ళ సంధ్య ముటుకులోజు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థలు రూపొందించబడిన నూతన క్యాలెండర్..2025ను చౌటుప్పల్ మండల కేంద్ర కార్యాలయంలో సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి సభ్యుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు తమ యొక్క జీవితంలో అన్వయించుకుంటే సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రజలు సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని సంరక్షించుకుంటూ ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. క్రిమిసంహారక మందులు, రసాయనాల తో పండించిన పంటలు తినడం వల్ల చిన్న పిల్లలకు సైతం షుగర్, బీపీలు వస్తున్నాయని ,వయసుతో నిమిత్తం లేకుండా కొత్త కొత్త రోగాలు రావడం మనందరం గమనిస్తున్నామని ఇప్పటికైనా ప్రజలంతా మేలుకొని సహజ, ప్రకృతి, గో ఆదారిత వ్యవసాయం చేసుకోవాలని, ప్రకృతిలో దొరికే ఆహార పదార్థాలు తినీ, కొద్దిపాటి వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా ఉండాలని కోరారు .ప్రతి ఇంటిలో కూరగాయలు, పాలకొరకు ఆవులను పెంచుకోవాలని సూసించారు . ముఖ్యంగా జన్యు మార్పిడి చేసిన బాయిలర్ చికెన్ , జెర్సీపాల ప్యాకెట్లు వాడకూడదని హెచ్చరించారు ,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇకముందు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య రాజు, డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత ,ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ వై చైతన్య రెడ్డి, వై రాజశేఖర్ రెడ్డి , బి పవన్ సభ్యులు, ఎం నీరజ, ఝాన్సీ రాణి, పి జయ శ్రీ ,బి నీరజ ,టి భవాని, నవనీత , సువర్ణ లక్ష్మి, కీర్తన ,పద్మ ,ఐలమ్మ, శోభారాణి ,శాలిని, అనూష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగులా సమస్య లు పరిస్కారం చేయాలి. జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ వెల్లడి.





## సదరం క్యాంపు లో. సమస్య లు లేకుండా చూడాలి. ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ప్రోత్సహం చేయాలి.

**కామారెడ్డి ప్రభాత దర్శిని. ప్రతినిధి. జనవరి. 09/25.**

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించవచ్చునీ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. దివ్యాంగులకు స్వయం సహాయక గ్రూప్ లు ఉన్నప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకొని ఋణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించేందుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో 5 శాతం కేటాయించాలని కోరిన మేరకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తామని తెలిపారు. రైల్వే పాసుల విషయంలో రైల్వే అథారిటీ వారికి లేఖలు రాస్తామని తెలిపారు. అలీంకో వారిచే క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చౌక ధరల దుకాణాల కేటాయింపులు ఆయా ఆర్డీఓ లతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ర్యాంపు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. అంతకుముందు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, ఎల్.డి.ఏం. రవికాంత్, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించవచ్చునీ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. దివ్యాంగులకు స్వయం సహాయక గ్రూప్ లు ఉన్నప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకొని ఋణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించేందుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో 5 శాతం కేటాయించాలని కోరిన మేరకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తామని తెలిపారు. రైల్వే పాసుల విషయంలో రైల్వే అథారిటీ వారికి లేఖలు రాస్తామని తెలిపారు. అలీంకో వారిచే క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చౌక ధరల దుకాణాల కేటాయింపులు ఆయా ఆర్డీఓ లతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ర్యాంపు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. అంతకుముందు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, ఎల్.డి.ఏం. రవికాంత్, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలోని డివిజన్ల అధ్యక్షులు నియామకం...

శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 09 (ప్రజాగొంతుక):



భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా, సంస్థగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ల వారిగా కొత్తవారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్త వారిని అధ్యక్షులుగా నియామకం చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, వివేకానంద నగర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉంటూ డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి పేద ప్రజలకు సేవ చేయిస్తూ సంస్థాగతంగా పార్టీని కూడా ముందుకు తీసుకెళ్లాలని రవి కుమార్ యాదవ్ సూచిస్తూ గ్రూపు రాజకీయాలు లేకుండా అందరితో కలగొలుపుగా ఉంటూ ముందుకు సాగాలని ఆలయాపన చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చేవారు ముందుకు రావద్దని సూచించారు. మిగతా డివిజన్ అధ్యక్షుల పేర్లు అతి త్వరలో తెలియజేస్తామని తెలిపారు. మియాపూర్ డివిజన్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, హఫీజ్పేట్ జితేందర్, ఆల్విన్ కాలనీ ఎత్తరి రమేష్, వివేకానంద నగర్ డివిజన్ డాక్టర్ వంశీ రెడ్డి, పాపి రెడ్డి నగర్ బాలు యాదవ్, లింగంపల్లి కిషోర్ ముదిరాజ్, గచ్చిబౌలి శివ సింగ్, చందానగర్ -శ్రీనివాస్ రెడ్డి గా నియమితులయ్యారు.

# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో. సంక్రాంతి సంబరాలు.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. జనవరి. 09/25.కరుణాకర్.





సంక్రాంతి సంబరాలు 2025 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు రంగవల్లుల పోటీలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ అసిస్ సంగ్వాన్ గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. అలాగే అడిషనల్ కలెక్టర్ విక్టర్ సార్ గారు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించినందున, న్యాయ నిర్ణీతలుగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రజిత మేడం వ్యవహరించారు. మొదటి బహుమతి వీణ, స్రవంతి ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారికి, ద్వితీయ బహుమతి సౌమ్య జమున బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తృతీయ బహుమతి ప్రియాంక పోస్టల్ శాఖ ఐడిఓసి గారికి, నాలుగవ బహుమతి రాజ్యలక్ష్మి స్వప్న ట్రెజరీ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని మంచి పేరును తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవోస్ సహ అధ్యక్షులు చక్రధర్, కోశాధికారి దేవరాజు ఉపాధ్యక్షులు యు. సాయిలు, లక్ష్మణ్, రాజ్యలక్ష్మి జాయింట్ సెక్రటరీ రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఈసీ నెంబర్లు సాయినాథ్ రంజిత్, దత్తాద్రి, అర్బన్ కార్యవర్గం నుండి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు సృజన్ కార్యదర్శి పవన్ నితిన్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# వేతనాలు పెంచేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

నాలుగు రోజులుగా చేస్తున్న హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ ల సమ్మె కు, ఏఐటియుసి మద్దతు

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




వేతనాలు పెంచేంతవరకు సమ్మె కొనసాగిస్తామని, వేతన సవరణ చట్టానికి అనుగుణంగా హెపిసిఎల్ ఇమాంపేట వద్ద పనిచేసే ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ లు, హెల్పర్ ల వేతనాలు పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లు, హెల్పర్ లు నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మె కు మద్దతు ప్రకటించి మాట్లాడారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వెహికల్ ట్రాన్స్పోర్ట్ రవాణా అసోసియేషన్ యాజమాన్యాలు తక్షణమే కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. కార్మికులు హెచ్పిసిఎల్ వద్ద సమ్మెకు దిగడంతో పెట్రోల్, డీజిల్ రవాణా నిలిచిపోయిందని తెలిపారు. ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లకు రోజుకు 1000 రూపాయలు హెల్పర్ లకు రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని తాము యాజమాన్యాన్ని కోరితే అందుకు ఒప్పుకోలేదని, హెపిసిఎల్ అధికారులు ఆయిల్ ట్యాంకర్ ల యజమానులు కలిసి కార్మికులను దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యూనియన్ లో పనిచేసే కార్మికులను తొలగిస్తామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. తాము రెండున్నర సంవత్సరాల తరువాత వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తే ట్యాంకర్ ల యజమానులు అంగీకరించక పోవడం వలన తాము సమ్మె చేస్తున్నామని తమ డిమాండ్ లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఐక్య ఉద్యమాలతో వేతనాలు పెంచేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, ఎఐటియుసి జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, ఏఐటియుసి అనుబంధ సంస్థ హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి బాబా, ప్రధాన కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, కోశాధికారి పిడమర్తి నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, గౌరవ అధ్యక్షులు రాచకొండ సాయిబాబా, మధుసూదన్, %ఎ% రాములు, నగేష్, లింగయ్య, సైదులు, హలీం, బాబు, శివరాజు, శ్రీను, సతీష్, రాములు, నాగేశ్వరరావు, రమేష్ , వై గణేష్, గణేషు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం, చిన్నారామచర్ల గ్రామంలో ఇటీవల మరణించిన కంత్రి ఎల్లమ్మ కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబాన్ని పరామర్శించి, సర్పంచ్ ఎండి ఖలీల్ బేగం అజాం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గాదెపాక మల్లేష్ రామగళ్ళ ఎల్లయ్య డీలర్ శ్రీను యావళ్ల బాల మల్లయ్య బెజగా మహేష్ యావల మల్లయ్య కంత్రి యాదయ్య కంత్రి రవి గంధ మల్ల దేవయ్య గంధ మల్ల మల్లయ్య గాదెపాక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు





## చౌడపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాసులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బ్యాగరి శ్రీనివాసులు నీ సన్మానించిన బిజెపి పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బ్యాగరి శ్రీనివాసులు మాట్లాడుతూ నామీద నమ్మకం తో నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తా అని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమం లో మజీ మండల అధ్యక్షులు బందయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్,రామాంజనేయులు,సీనియర్ నాయకులు జనార్ధన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాసయ్య,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం,నరసింహులు,బాల్రాజ్,బ్రహ్మం,రమేష్,మోహన్,చెన్నప్ప,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన ఆల్వాల్ వనజ అశోక్...



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట కు చెందిన అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వనజ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుండి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ ( క్యుఏంఆర్ఎస్సిఏ ) ప్రధాన కార్యదర్శి గా, మండల అధ్యక్షురాలుగా, ట్రస్మా మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలులుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వనజ అశోక్ కు పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అలాగే టీచింగ్ – నాన్ టీచింగ్ స్టాఫ్ కు కూడా హెల్త్ కార్డులు అందించేలా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించిందుకు చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని వనజ తెలిపారు.

## తడ్కల్ లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టిన ఎస్ఐ

ప్రజాగొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం కంగ్టి ఏస్ఐ విజయ్ కుమార్ అధ్వర్యంలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ముమ్మరంగా నిర్వహించారు వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను ఎట్టి పరిస్థితులలో నడపకుడదని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఏస్ ఐ అన్నాడు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కటినంగా శిక్ష ఉంటుందని అన్నాడు ఈ కార్యక్రమంలో ఏస్ ఐ విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు



## అసిస్టెంట్ లైన్మెన్ కు సన్మానం

ప్రజా గొంతుక/ జనగామ బాణాపురం కాలనీ నివాసులు మహిళలు పెద్ద ఎత్తున విద్యుత్ సంస్థకు సంబంధించినటువంటి మాచర్ల కుమారస్వామి కి జేఎల్ఎం గా అసిస్టెంట్ లైన్మెన్ గా వీరి కాలనీకి సేవ చేసిన సందర్భంగా వీరు అతని సేవను గుర్తించి అతనికి కనకదుర్గమ్మ సాక్షిగా సన్మానం చేయడం జరిగింది. నాకు సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను ఇంత గొప్ప పేరు తెచ్చిన నా సంస్థ కూడా అ రుణపడి ఉంటాను అని మీకు అందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారు.

